AKSHARA TODAY
అక్షర టుడే
TOWARDS... TRUTH. TRUST. TREND
WWW.AKSHARATODAYNEWS.COM
7-8-2026 (Friday) MAIN EDITION

## ఆగస్టు 10న శ్రీశైలం 4వ యూనిట్ పునఃప్రారంభం



**అక్షరటుడే, నాగర్‌కర్నూల్:** నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం కృష్ణగిరి (ఈగల పెంట) సమీపంలోని తెలంగాణ శ్రీశైలం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రంలో సుమారు ఆరు సంవత్సరాల క్రితం జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో దెబ్బతిన్న 4వ యూనిట్ ఎట్టకేలకు మళ్లీ విద్యుత్ ఉత్పత్తికి సిద్ధమైంది. ఈ నెల 10న ఈ యూనిట్‌ను ప్రారంభించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

## బ్యాంకాక్‌లోని స్కూల్‌లో కాల్పుల కలకలం



**అక్షరటుడే, నేషనల్ డెస్క్**: బ్యాంకాక్‌లోని ఓ స్కూల్‌లో కాల్పుల కలకలం చోటు చేసుకుంది. నొంతబురి ప్రావిన్స్‌లోని డెబ్సిరిన్ స్కూల్‌లో శుక్రవారం ఉదయం ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఒక పాఠశాలలో ఒక విద్యార్థి కాల్పులు జరిపి, ఆ తర్వాత ఆత్మహత్య చేసుకోవడంతో కనీసం ఒక ఉపాధ్యాయుడు మరణించగా, మరో నలుగురు గాయపడ్డారని అధికారులు తెలిపారు. గాయపడిన వారిలో ఒక ఉపాధ్యాయుడు, ముగ్గురు విద్యార్థులు ఉన్నారు.

## పాక్ వ్యాఖ్యలపై జమ్మూకశ్మీర్ సీఎం కౌంటర్



అక్షరటుడే, నేషనల్ డెస్క్: పాకిస్థాన్ వ్యాఖ్యలపై జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కౌంటర్ ఇచ్చారు. ఆర్టికల్ 370 రద్దుపై షెహబాజ్ షరీఫ్ చేసిన ప్రకటన గురించి మాట్లాడుతూ.. మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నది వారే అని విమర్శించారు. ఆర్టికల్ 370 రద్దు భారత్ అంతర్గత విషయమని స్పష్టం చేశారు.

## చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయం



అక్షరటుడే, హైదరాబాద్ సిటీ : హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించారు.

## కాంట్రాక్టర్లను వేధించొద్దు




అక్షరటుడే, హైదరాబాద్: కాంట్రాక్టర్లను వేధించవద్దని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గనుల శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు నిర్మాణానికి ఇసుక, మట్టి, మెటల్ అత్యవసరమని పేర్కొన్నారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడే వారిని వదిలేసి, కాంట్రాక్టర్లపై చర్యలు సరికాదన్నారు.



## ఎన్ని అవమానాలనైనా ఎదుర్కొంటా: విజయ్

**అక్షరటుడే, తమిళనాడు:** తమిళనాడు శాసనసభ సమావేశాల్లో కావేరీ జలాల వివాదంపై అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర చర్చ జరిగింది. మేకెదాటు ప్రాజెక్ట్, కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు తదితర అంశాలపై ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ చేసిన విమర్శలకు ముఖ్యమంత్రి విజయ్ గట్టిగా బదులిచ్చారు. తమిళనాడు ప్రజల ప్రయోజనాల కోసం ఎన్ని అవమానాలనైనా ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.



## జీవితకాలం జైలులోనే గడపాల్సి వస్తుంది : హైకోర్టు

**అక్షరటుడే, హైదరాబాద్:** కంటోన్మెంట్ బోర్డుకు బకాయిపడిన రూ. 33 కోట్ల నిధుల విడుదల వ్యవహారానికి సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసులో తెలంగాణ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా శుక్రవారం హైకోర్టు ఎదుట హాజరయ్యారు. అధికారులను పదే పదే కోర్టుకు రప్పించడం బాధాకరమని ధర్మాసనం పేర్కొంది. సందీప్ సుల్తానియాపై ఇప్పటికే ఎన్నో కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని, ఆయనపై ఉన్న అన్ని కేసుల్లో గనక శిక్ష విధిస్తే జీవితకాలం జైలులోనే గడపాల్సి

**ఈఎంఐ చెల్లింపులు చేయని వ్యక్తులను వేధించకుండా చూసేందుకు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కొత్త నిబంధనలను తీసుకువచ్చింది. బ్యాంకులు, రుణదాతలు రుణగ్రహీతలను ఎలా సంప్రదించాలి, వసూలు ఏజెంట్లు ఎలా మాట్లాడాలి, ఎప్పుడు కాల్ చేయాలి, క్షేత్రస్థాయి పర్యటనలు ఎలా నిర్వహించాలి అనే విషయాలపై కఠినమైన నిబంధనలను పాటించాలని స్పష్టం చేసింది. లోన్ తీసుకున్న వారికి వేధింపుల నుంచి ఊరట కలిగించేలా ఉన్న ఈ నిబంధనలు జనవరి 1, 2027 నుండి అమల్లోకి రానున్నాయి.**

**- అక్షరటుడే, నేషనల్ డెస్క్**




# లోన్ వేధింపులకు చెక్

- ఆర్‌బీఐ కీలక సూచనలు
- రుణగ్రహీతలకు గుడ్‌న్యూస్
- వచ్చే ఏడాది జనవరి 1 నుంచి కొత్త రూల్స్

ప్రస్తుతం బ్యాంకులు, సంస్థలు లోన్లు ఇస్తామని కస్టమర్లను సంప్రదిస్తున్నాయి. ఆ రుణాలు చెల్లించడంతో కాస్తా ఆలస్యం అయినా వినియోగదారులపై వేధింపులకు పాల్పడుతున్నాయి. రికవరీ ఏజెంట్లను ఇంటికి పంపి నానా హంగామా చేస్తున్నాయి. దీంతో రుణగ్రహీతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో ఆర్‌బీఐ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. బ్యాంకులు, వసూలు ఏజెంట్లు సాధారణంగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల మధ్య మాత్రమే రుణగ్రహీతలను సంప్రదించాలి. ఈ సమయాలకు వెలుపల కాల్స్ లేదా పర్యటనలు, రుణగ్రహీత ప్రత్యేకంగా అభ్యర్థించినా లేదా అధికారం ఇచ్చినా మాత్రమే అనుమతించబడతాయి. ఆత్మీయుల మరణం, వైద్య అత్యవసర పరిస్థితి లేదా వివాహ వేడుక వంటి సున్నితమైన పరిస్థితులలో లోన్ తీసుకున్న వారిని వేధించొద్దు. బెదిరింపు, దూషణ, భయపెట్టే భాషను ఉపయోగించడాన్ని కూడా ఆర్‌బీఐ నిషేధించింది.

### ఇంటిని నేరుగా రావొద్దు

ప్రస్తుతం పలువురు లోన్ రికవరీ ఏజెంట్లు వేధింపులకు పాల్పడుతున్నారు. డబ్బులు కట్టకపోతే సోషల్ మీడియాలో రుణగ్రహీతకు సంబంధించిన వ్యక్తిగత వివరాలు, తప్పుడు సమాచారం, మార్ఫింగ్ వీడియోలు పోస్టు చేస్తున్నారు. ఇలాంటివి చేయొద్దని ఆర్‌బీఐ తాజాగా ఆదేశించింది. అలాగే ఏజెంట్లు నేరుగా రుణగ్రహీత ఇంటికి రావొద్దు. వ్యక్తిగతంగా సందర్శించడానికి ముందు, రుణగ్రహీతకు కనీసం ఒక రోజు ముందుగా తెలియజేయాలి. ఏజెంట్లు తప్పనిసరిగా గుర్తింపు కార్డు, అధికార పత్రం, సంబంధిత నోటీసును కలిగి ఉండాలి.

### శిక్షణ ఇవ్వాలి

లోన్ రికవరి బాధ్యతను ఔట్ సోర్సింగ్‌కు ఇచ్చినా.. బ్యాంకులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. రికవరీ ఏజెంట్లకు సరైన శిక్షణ ఇవ్వాలని, బ్యాంకులు దూకుడు రికవరీ వ్యూహాలను ప్రోత్సహించకుండా చూసుకోవాలని కూడా ఆర్‌బీఐ పేర్కొంది. బకాయిలను వసూలు చేయడానికి రికవరీ ఏజెంట్లకు అవసరమైన సమాచారం మాత్రమే అందాలి. రుణగ్రహీతల వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం కాకుండా నిరోధించడానికి భద్రతా చర్యలు చేపట్టాలని బ్యాంకులను ఆర్‌బీఐ ఆదేశించింది. ఫోన్, ట్యాబ్, ల్యాప్‌టాప్ వంటి వస్తులు ఈఎంఐలో తీసుకొని డబ్బు చెల్లించకపోతే రుణదాత వాటిని లాక్ చేయొచ్చని ఆర్‌బీఐ తెలిపింది. అయితే రుణం చెల్లించకుండా 30 రోజుల తర్వాతే నియంత్రణలు ప్రారంభించవచ్చు. ఖాతా 60 రోజులు బకాయి ఉన్న తర్వాత మాత్రమే పరికరంపై పూర్తి నియంత్రణ విధించవచ్చు. ఒకవేళ డబ్బులు చెల్లిస్తే గంటలోపు ఆ

## అమిత్ షాతో రాజీనామా చేయించాలి : కేసీ వేణుగోపాల్



**అక్షరటుడే, ఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియాస్ ఇంటర్నేషనల్ మూవ్‌మెంట్ టు యునైట్ నేషన్స్ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. వారికి యువతపట్ల నిజాయితీ ఉంటే హోం మంత్రి అమిత్ షాతో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. కనీసం పార్లమెంటుకు వచ్చి విద్యార్థులకు క్షమాపణ చెప్పాలన్నారు. జార్ఖండ్‌లో అభ్యర్థుల నిరసనపై వేణుగోపాల్ మాట్లాడారు. విద్యార్థులు తమ న్యాయమైన సమస్యల కోసం ఎక్కడైతే నిజమైన నిరసనలు చేపడతారో, అక్కడ తాము వారికి అండగా నిలబడతామని స్పష్టం చేశారు.


## ఖజానా ఖాళీగా ఉంది: చంద్రబాబు




**అక్షరటుడే, ఏపీ:** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఎంతైనా ఖర్చు పెట్టాలని అనుకుంటున్నా, కానీ ఖజానా ఖాళీగా ఉందన్నారు. నేతన్న సేవలో పథకాన్ని చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గుంతలు తవ్విన రాష్ట్రాన్ని తనకు అప్పజెప్పారని పేర్కొన్నారు. రోడ్లపై ఉన్న గుంతలన్నీ పూడ్చామని తెలిపారు. అభివృద్ధిపైనే ఫోకస్ పెడుతున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు రుణపడి ఉందన్నారు. గత ప్రభుత్వంలో చేనేత కార్మికులు ఇబ్బందులు పడ్డారని బాబు అన్నారు.

## శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

**అక్షరటుడే, శ్రీశైలం** : ఎగువన కురుస్తున్న వర్షాలతో కృష్ణానది ఉధృతంగా పారుతోంది. జూరాల, శ్రీశైలం జలాశయాలకు ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. జూరాల ప్రాజెక్టుకు 2.20 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా.. విద్యుత్ ఉత్పత్తి, గేట్ల ద్వారా 2,11,615 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8.22 టీఎంసీల నీరు నిల్వ ఉంది. శ్రీశైలం ప్రాజెక్ట్‌లోకి 2,07,821 క్యూసెక్కుల వరద వస్తోంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 215.8 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 155.3 టీఎంసీలకు చేరింది. ఎగువ నుంచి వరద కొనసాగుతుండటంతో.. అధికారులు జల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించారు.



## ఎలాగైనా నా భర్తను చంపు.. ప్రియుడికి మెసేజ్ చేసిన భార్య



**అక్షరటుడే, మహబూబ్‌నగర్:** ఓ మహిళ తన భర్తను ఎలాగైనా చంపాలని ప్రియుడికి మెసేజ్ పంపింది. లేదంటే తాను చనిపోతానని పేర్కొంది. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్లు మండలం చిలుకోడుకు చెందిన రాజేశ్వరరావుకు 2016లో సూర్యాపేట జిల్లాకు చెందిన భవానితో వివాహం అయింది. వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. సైదులు అనే కొరియర్ బాయ్‌తో భవాని వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయం భర్తకు తెలిసింది. దీంతో గత నెల 27న పెద్దల సమక్షంలో రాజేశ్వరరావు పంచాయితీ పెట్టాడు. అనంతరం తన అన్నను తీసుకురావడానికి రాజేశ్వరరావు వెళ్తుండగా.. అతని సైదులు వెంబడించాడు. అతడి నుంచి తప్పించుకొని ఆయన ఇంటికి వచ్చి భార్య ఫోన్ చెక్ చేశారు. తన భర్తను చంపాలని వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రియుడికి తన భార్య పంపిన మెసేజ్ చూసి రాజేశ్వరరావు షాక్ అయ్యాడు.

## వరుణయాగం నిర్వహించనున్న సీఎం



**అక్షరటుడే, హైదరాబాద్** : తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురవాలని ఈనెల 10న ప్రభుత్వం వరుణయాగం నిర్వహించనుంది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరుణయాగం నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే యాదగిరిగుట్ట అర్చకులు, వేద పండితులు ముహూర్తం ఖరారు చేశారు. 10న నాగార్జున సాగర్ డ్యామ్ తీరంలోని విజయవిహార్ ప్రాంగణంలో యాగం చేయనున్నారు. పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు.

## బావిలో అలలు.. గుజరాత్‌లో వింత



**అక్షరటుడే, గుజరాత్:** గుజరాత్‌లో వింత ఘటన చోటు చేసుకుంది. ఓ బావిలో అలలు రావడంతో స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా బావుల్లో నీరు నిలకడగా ఉంటుంది. అయితే మోర్బి తాలూకాలోని విర్పర్డా గ్రామంలో ఒక అసాధారణ సంఘటన నమోదైంది. అక్కడి ఒక వ్యవసాయ బావిలో అలల వంటి కదలికలు కనిపిస్తున్నాయి. భూగర్భ జల పరిశోధన బృందం నుండి సవివరమైన నివేదికను ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

## మోహన్ భగవత్ వ్యాఖ్యలపై స్పందించిన అభిజిత్ దీప్కే

**అక్షరటుడే, మహారాష్ట్ర** : జెన్‌జెడ్ గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే స్పందించారు. 'జెన్‌జెడ్' తరాన్ని దేశ వ్యతిరేకులుగా ముద్ర వేయకూడదని ఆర్ఎస్ఎస్ చీఫ్ చెప్పారని అభిజిత్ అన్నారు. ఆయన బీజేపీకి మార్గదర్శిగా వ్యవహరిస్తున్నారు కాబట్టి, ఇదే విషయాన్ని బీజేపీకి, నరేంద్ర మోదీకి కూడా తెలియజేయాలని కోరారు. వారు మోహన్ భగవత్ మాటలను వింటారని, వాటిని పాటిస్తారని ఆయన ఆశించారు. బీజేపీ ఆర్ఎస్ఎస్‌ను ధిక్కరించే అవకాశం తక్కువ అన్నారు. జార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనపై తాము వారికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. తమ ప్రతినిధి బృందం ఆ ప్రాంతాన్ని సందర్శించింద

